నేడు కరీంనగర్‌కు కేటీఆర్

బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశానికి హాజరు

కరీంనగర్, మార్చి 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : పాతికేళ్ల వసంతాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 27న వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహించనున్న విషయం తెలిసిందే. దీన్ని పురస్కరించుకొని ఆదివారం కరీంనగర్‌లో ఉమ్మడి జిల్లా రజతోత్సవ సన్నాహక ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బీఆర్ఎస్ నిర్వహిస్తున్నది. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లాలోని 13 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి వేలాది మంది ముఖ్య కార్యకర్తలు తరలి రానుండగా.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. కరీంనగర్ బైపాస్ రోడ్డులోని వీ కన్వెన్షన్‌లో జరిగే సభకు ఐదు వేలకు పైగా ముఖ్యకార్యకర్తలు వస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. కేటీఆర్‌కు గ్రాండ్ వెల్‌కమ్ చేప్పేందుకు ఏర్పాట్లు చేశారు. కరీంనగర్‌లోని రాంనగర్ చౌరస్తా నుంచి ర్యాలీ ప్రారంభమై, తెలంగాణ చౌక్, కమాన్‌మీదుగా సభాప్రాంగణం వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. స్వాగతం తర్వాత జరిగే సభలో.. కేటీఆర్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారు.

సిరిసిల్లలోని గాంధీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కేటీఆర్ టీ స్టాల్‌ను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

అభిమానికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కేటీఆర్

సిరిసిల్లలో చిరువ్యాపారికి అండ

జిల్లా కేంద్రంలో టీ స్టాల్ ఏర్పాటు

నేడు ప్రారంభించనున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

సిరిసిల్ల టౌన్, మార్చి 22: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తనను నమ్ముకున్న వారికి అండగా నిలిచారు. సొంత ఖర్చులతో జిల్లా కేంద్రంలో టీ స్టాల్ ఏర్పాటు చేయించి చిరు వ్యాపారికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ఆదివారం సిరిసిల్లలో టీ స్టాల్ ప్రారంభోత్సవం చేయనుండగా, ఏర్పాట్లను బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. వివరాల్లోకి వెళ్తే సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన చిరు వ్యాపారి బత్తుల శ్రీనివాస్ స్థానిక బతుకమ్మ ఘాట్ వద్ద టీ స్టాల్ నడుపుకొంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కేటీఆర్‌పై ఉన్న అభిమానంతో శ్రీనివాస్ తన హోటల్‌కు కేటీఆర్ టీ స్టాల్ అని పేరు పెట్టుకోవడంతోపాటు హోటల్‌పై కేటీఆర్ ఫొటోలను ఏర్పాటు చేశాడు. గత నెలలో మున్సిపల్ అధికారులు ట్రేడ్ లైసెన్స్ లేదంటూ శ్రీనివాస్ నిర్వహిస్తున్న హోటల్‌ను మూసివేయించారు. అదే రోజు శ్రీనివాస్‌తో కేటీఆర్ ఫోన్‌లో మాట్లాడి భరోసానిచ్చారు.

సాహితీవేత్త ఆచార్య లక్ష్మణమూర్తి అస్తమయం

అమెరికన్, ఇండియన్ సాహిత్యంలో ఉపన్యాసాలు

ప్రగాఢ సంతాపం తెలిపిన సాహితీలోకం

పోచమ్మమైదాన్, మార్చి 22: హనుమకొండ జిల్లా కేంద్రానికి చెందిన సంస్కృతాంగ్ల సాహితీవేత్త ఆచార్య ఎస్ లక్ష్మణ మూర్తి (86) హైదరాబాద్‌లో శనివారం కన్నుమూశారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం చందుపట్లకు చెందిన పెరంబుదూరు రాఘవాచార్య, తాయమ్మ దంపతులకు 1940 జూలై 19న లక్ష్మణమూర్తి జన్మించారు. ఎంఏ ఇంగ్లిష్, సంస్కృతం, జర్మన్ భాషలో ఎంఫిల్, పీహెచ్‌డీ చేశారు. వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో ఇంగ్లిష్ హెచ్‌వోడీగా, ఫ్యాకల్టీ ఆఫ్ డీన్‌గా, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా పనిచేశారు. ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత పదవులు చేపట్టారు. 1980లో అమెరికా యూనివర్సిటీలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. అమెరికాకు రెండు పర్యాయాలు ఫుల్ టైమ్ స్కాలర్ (ఫెలోషిప్)గా వెళ్లి పలు విశ్వవిద్యాలయాల్లో ఉపన్యాసాలు ఇచ్చారు. అమెరికన్ నవలా రచయిత విలియ స్టైరన్‌పై పరిశోధన చేసి, సిద్ధాంత గ్రంథాన్ని రాశారు. ఆ గ్రంథంపై అక్కడి రచయితలు.. లక్ష్మణమూర్తిని బెస్ట్ ప్రొఫెసర్‌గా అభివర్ణించారు. అమెరికన్, ఇండియన్ సాహిత్యంలో ఉపన్యాసాలు ఇచ్చి దేశ గౌరవాన్ని నిలబెట్టారు. 1961లో నరసరావుపేటలో జరిగిన పొట్టి శ్రీరాములు స్మారక ఉపన్యాస పోటీల్లో స్వర్ణ పతకాన్ని సాధించారు. కవి, రచయితగా సహృదయ సాహిత్య సాంస్కృతిక సంస్థకు మార్గదర్శిగా, మిత్రమండలి సంస్థకు పలు రకాల సేవలు అందించారు. సంస్కృతం, ఆంగ్లం, తెలుగు భాషల్లో పద్య కావ్యాలు, వ్యాస సంపుటాలు రచించారు. 'గోపికా వల్లభ, సమర్పణం' పద్య కావ్యాలు, ఉపనిషత్తులు, గీతాంజలి, గడప దేహాళి తదితర వ్యాస సంపుటాలు రాశారు. ఆయన పర్యవేక్షణలో కాకతీయ యూనివర్సిటీలో అనేక మంది ఎంఫిల్, పీహెచ్‌డీ చేశారు. అనేక యూనివర్సిటీల్లో ఇంగ్లిష్, సంస్కృత సాహిత్యంపై ఉపన్యాసాలు ఇచ్చారు. వేదాంత శాస్త్రాన్ని లోతుగా అభ్యసించి, కూలంకషంగా చర్చించారు. నేషనల్ బుక్ ట్రస్ట్‌కు ఇంగ్లిష్‌లో అనేక పుస్తకాలు పంపారు. లక్ష్మణమూర్తి మృతి పట్ల సహృదయ సంస్థ సభ్యులు గిరిజామనోహరబాబు, కుందావఝుల కృష్ణమూర్తి, వనం లక్ష్మీకాంతారావు, డాక్టర్ ఎన్‌వీఎన్ చారి, మిత్ర మండలి బాధ్యులు అంపశయ్య నవీన్, నాగిళ్ల రామశాస్త్రి, వీఆర్ విద్యార్థి సంతాపం ప్రకటించారు. లక్ష్మణమూర్తి మృతితో వారి శిష్యులు, అభిమానులు, సాహితీవేత్తలు శోకసంద్రంలో మునిగారు.

కొడంగల్‌లో గొంతు తడవట్లే!

సీఎం సొంత నియోజకవర్గంలో ప్రజల 'పానీ'పాట్లు

- భూగర్భజలాలు అడుగంటి తాగునీటి ఇక్కట్లు
- వారానికొకసారే మిషన్ భగీరథ నీటి సరఫరా
- గిరిజనానికి వ్యవసాయ బోర్లు, బావులే దిక్కు
- బొంరాసుపేట్, కొడంగల్ మండలాల్లో తీవ్రం

బోరబండతండాలో వ్యవసాయ పొలంలోని బోర్ వద్ద నీటిని నింపుకొంటున్న మహిళలు

వికారాబాద్, మార్చి 22, (నమస్తే తెలంగాణ)/కొడంగల్: ఎక్కడికక్కడ అడుగంటిన భూగర్భజలాలు.. మిషన్ భగీరథపై నిర్లక్ష్యంతో నిలిచిన నీటి సరఫరా.. తెల్లారితే ఊళ్లకు దూరంగా ఉన్న వ్యవసాయ బోరుబావుల వద్దకు బిందెలు, క్యాన్లతో పరుగులు.. అడుగంటిన బోరు బావుల నుంచి నీరు పట్టుకోకుండా అభ్యంతరాలు.. ఫలితంగా సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్ ప్రాంతం గొంతెండుతున్నది. వేలాది కోట్లు ప్రకటించానని సీఎం చెప్పుకుంటున్నా, కడా పేరిట అభివృద్ధి అంటూ ఢంకా బజాయిస్తున్నా.. నియోజకవర్గ ప్రజలు మాత్రం తీరని దాహార్తితో నేడు నిత్యం అవస్థలు పడుతున్నారు. ఇలా పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టుగా కొడంగల్ ప్రాంత పరిస్థితి మారింది. గత వారం, 10 రోజులుగా ఈ ప్రాంత ప్రజలు తాగునీటి కోసం పడరాని పాట్లు పడుతున్నారు. నియోజకవర్గంలోని వివిధ తండాల గిరిజన మహిళలు, పిల్లాజెల్లలు కలిసి దూరానికి నడుచుకుంటూ వెళ్లి పొలాల నుంచి బిందెలతో తాగునీటిని తెచ్చుకుంటున్న దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. కడాకు రూ.వేల కోట్ల నిధులిచ్చామని ప్రచారం చేసుకుంటున్నా.. కనీసం ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయకపోవడం శోచనీయమని ప్రజలు పేర్కొంటున్నారు. ఇదే సమయంలో మిషన్ భగీరథ పథకంలో భాగంగా ఇంటింటికీ నల్లాల ద్వారా తాగునీరు అందించి పదేండ్ల పాటు ప్రజల దాహార్తిని తీర్చిన మాజీ సీఎం కేసీఆర్ పాలనను కొడంగల్ ప్రాంత ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు.

ఊరూరా తాగునీటి కటకట

కొడంగల్ మండలంలోని టేకల్‌కోడ్, హస్నాబాద్, నిన్న ఆలేడ్, బొంరాస్‌పేట మండలం బోరబండ తండా, సూర్యనాయక్ తండాలో తీవ్ర తాగునీటికి కటకట ఏర్పడింది. తెల్లారితే చాలు తాగునీటి కోసం ప్రజలు వ్యవసాయ పొలాల్లోని బోరు బావుల వద్దకు పరుగులు తీస్తున్నారు. బోరు బావుల్లోనూ నీటి నిల్వలు రోజురోజుకూ తగ్గిపోతుండటంతో పొలాల వద్ద నీటిని పట్టుకోనివ్వకుండా అభ్యంతరాలు తెలుపుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హస్నాబాద్ గ్రామంలో రెండురోజులకు ఓ సారి నీటి సరఫరా అవుతుండగా, ఆలేడ్ గ్రామంలో గత వారం రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయిందని, నీటి సరఫరా జరిగినా ఒకటి, రెండు బిందెలతోనే సరిపెట్టుకోవాల్సి వస్తుందని స్థానికులు తెలిపారు. కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోనూ నెలలో వారం రోజులు ఇదే పరిస్థితులు ఉన్నాయని స్థానికులు తెలిపారు. దౌల్తాబాద్, దుద్యాల మండలాల్లోని వివిధ గ్రామాల్లోనూ తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మార్చి నెలలోనే పరిస్థితి ఈ విధంగా ఉంటే ఏప్రిల్, మే మాసాల్లో తాగునీటి కష్టాలు ఏ విధంగా ఉంటాయోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

ధర్మాపూర్ దాహం తీర్చిన మిషన్ భగీరథ

ధర్మాపూర్ గ్రామంలో ఏండ్ల నుంచి 3 కిలోమీటర్ల దూరంలోని గుట్టల్లో పారే చెలిమ నీటితోనే గ్రామస్తులు దాహం తీర్చుకునేవారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా చెలిమ వద్ద బారులు తీరే పరిస్థితి ఉండేది. నేడు ఆ గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా కొనసాగుతుండటంతో ప్రజలు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఇండ్ల వద్దే నీటిని పట్టుకొంటున్నారు. భగీరథ నీటి సరఫరా నిలిచిపోతే చెలిమ నీరే దిక్కని చెప్తున్నారు.

4 రోజులుగా నీళ్లు రావడం లేదు

ఆలేడ్ గ్రామంలో గత నాలుగు రోజులుగా తాగునీటి సరఫరా కొనసాగడం లేదు. ఎండలకు బోర్లలో కూడా నీళ్లు అంతంతగా వస్తున్నాయి. తాగునీటి కోసం వ్యవసాయ పొలాల వద్దకు పరుగులు పెడుతున్నాం. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు నీళ్లకు తిప్పలు లేకుండే. కానీ ఇప్పుడు ఎండాకాలం రాగానే ఈ పరిస్థితి ఉంటే, అసలైన ఎండాకాలంలో పరిస్థితి ఏట్లుంటుందోనని భయమేస్తుంది.

- పల్లవి, ఆలేడ్, కొడంగల్

పదేండ్లు నీళ్ల తిప్పలు లేకుండే

అప్పట్లో మిషన్ భగీరథ పథకం నీళ్లు కాక ముందు తాగునీళ్ల కోసం నానా తిప్పలు ఉండేది. మిషన్ భగరథ పైప్‌లైన్లు గ్రామానికి వచ్చిన పదేండ్లు ఇండ్ల వద్దే నల్లాల్లో నీళ్లను పట్టుకున్నం. మళ్లీ ఇప్పుడు నీళ్లకొసం పొలాలకు వెళ్లాల్సి వస్తున్నది. మరో రెండు నెలలు ఏవిధంగా ఉంటుందోనని భయంగా ఉన్నది. వారం రోజులుగా నీళ్లు లేవు. ఎప్పుడు వస్తాయోనని ఎదురు చూస్తున్నాం. ఎవరితో చెప్పుకోవాలో అర్థం కావడం లేదు.

- దొడ్డికాడి లక్ష్మి, ఆలేడ్, కొడంగల్

నీళ్లకు ఎంత తిప్పలొచ్చింది

మళ్లీ నీళ్లకు తిప్పలు వచ్చింది. ఆ కాలంలో నీళ్లు రాక చేన్లకు వెళ్లే వాళ్లం. మళ్లీ ఇప్పుడు ఖాళీ బిందెలు పట్టుకొని చేన్లకు వెళ్లడం చాలా బాధగా ఉన్నది. ఇంట్లో పనులు వదులుకొని నీళ్లు తెచ్చుకునేందుకు వెళ్లాల్సి వస్తున్నది. ఎండల్లో చేన్లకు వెళ్లి నీళ్లు తెచ్చుకోలేకపోతున్నం. నీళ్లు లేకుంటే పని కాదు. ఏమైనా చేసి నీళ్ల తిప్పలు లేకుండా చూడండి.

-భీమని బాయి, మేడిచెట్టు తండా, బొంరాస్‌పేట

కేసీఆర్ నీళ్లు రావడం లేదు

మా తండాకు కేసీఆర్ నీళ్లు రావడం లేదు. పొద్దున్నే నీళ్లకోసం బిందెలు పట్టుకొని చేన్లకు పోతున్నం. బోర్ కాడ ఆ రైతు నీళ్లు పట్టుకోనివ్వడం లేదు. చేనుకు నీళ్లు సరిపోతలేదని బెదిరిస్తున్నరు. కేసీఆర్ ఉన్నప్పుడు మాకెప్పుడు కూడా నీళ్ల తిప్పలు రాలేదు. ఇంటి వద్దే నీళ్లను పట్టుకునేది. అప్పుడు ఎండాకాలంలోనూ తిప్పలు కాలేదు. ఇప్పుడే ఎందుకు వస్తుంది. అప్పట్లాగనే ఇప్పుడూ నీళ్లివ్వండి సారూ.

- హేమీబాయి, రైతు, బోడబండ తండ, బొంరాస్‌పేట్

కళ్యాణమస్తు

..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును
మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను

★రెడ్డి:27 Yrs, 5'11", MS, B.Tech, SWE, USA, 95K P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★కాపు:27 Yrs, 6 Ft, B.Tech, IIT, MBA, Manager, 35 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★మున్నూరుకాపు:28 Yrs, 5'10", B.Tech., SWE, 12 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★కమ్మ:29 Yrs, 5'10", B.Tech, (NIT) MBA, SWE, 35 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444

★గౌడ్స్:33 Yrs, 5'11", MS, SWE Australia, 350 to 400 K గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★పద్మశాలి:32 Yrs, 5'10", B.Tech., SWE, 10 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★ముదిరాజ్: 31 Yrs, 5'11', B.Tech., Manager, 22 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★SC మాల: 30 Yrs, 5'9" B.Tech., (IIT) SWE, 22 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9246960888

★SC మాదిగ:29Yrs,5'7", B.Tech., Govt. Job, 12 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 7207930999

★2వ పెళ్ళి-CASTE NO BAR: 37 Yrs, 5'8", MBBS, MD, DM, Doctor గల వరునికి తగిన Doctor వధువు కావలెను. 9248064777

వరుడు కావలెను

★రెడ్డి:29 Yrs, 5'5", B.Tech, SWE, 50 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777

★కాపు:29 Yrs, 5'2", B.Tech., SWE, 14 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★మున్నూరుకాపు: 27 Yrs, 5'6", MS, USA, SWE, 100K P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

★కమ్మ:27 Yrs, 5'4", B.Tech., SWE, 14 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444

★గౌడ్స్:39 Yrs, 5'5", MBBS, PG, Doctor వధువుకు MBBS, PG చేసిన Doctor వరుడు కావలెను. 7207930999

★పద్మశాలి: 27 Yrs, 5'6", B.Tech., SWE, 10 to 15 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229

★ముదిరాజ్:26 Yrs, 5'6", B.Tech., SWE, 30,000 Lakhs P/A వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444

★SC మాల: 28 Yrs, 5'4", B.Tech., Govt. Job, 10 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

★SC మాదిగ:31 Yrs, 5'1", B.Tech (IIT), MBA, Manager, 10 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229

★2వ పెళ్ళి:30 Yrs, 5'4" M.Tech., Digital Marketing, 24 Lakhs P/A గల వధువుకి వరుడు కావలెను. 9248064777

వధువు కావలెను

★రెడ్డి: లేట్ మ్యారేజ్, 42 Yrs, 5'6", Hyd, Pvt. Job, వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 9110710354.

★ఆర్య వైశ్య అబ్బాయి 1989, M.Ed. పార్ట్ టైమ్ లెక్చరర్, వ్యవసాయం, 30 వేలు, ఆస్తి 70 లక్షలు, నల్లగొండ, వీరయ్య 9121325068, కోమట్ల అమ్మాయి కావలెను 1వ, M9HB, మునుగోడు రోడ్డు.

వరుడు కావలెను

★గౌడ: 33 Yrs, ఎత్తు: 5', B.Tech, హైదరాబాద్‌లో జాబ్, 40,000/- P/M అందమైన వధువుకి వరుడు కావలెను. సంప్రదించండి: 7893841849.

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/- 9848077857

రెచ్చిపోయిన ఇసుక మాఫియా

నల్లగొండలో నమస్తే తెలంగాణ విలేకరిపై దాడికి యత్నం

వేములపల్లి, మార్చి 22 : నల్లగొండ జిల్లాలో ఇసుకమాఫియా అధికార పార్టీ నేతల అండతో రెచ్చిపోతున్నది. పాలేరు వాగు నుంచి ఇసుకను తరలిస్తున్నారని పోలీసులు, మీడియాకు సమాచారం అందింది. దీంతో ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సమయంలో ఫొటోలు తీస్తున్న నమస్తే విలేకరి రాముపై ఇసుక మాఫియాకు చెందిన సురేశ్ దాడికి యత్నించాడు.'పోలీసులే పట్టుకోవడం లేదు, మీరెందుకురా వస్తున్నారు' అని ఆగ్రహించాడు.

ఇసుక రీచ్‌ను రద్దు చేయాలి

ఆత్మకూర్ గ్రామ పంచాయతీ ఎదుట గ్రామస్తుల నిరసన

మెట్‌పల్లి రూరల్, మార్చి 22: జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ పెద్దవాగులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ను రద్దు చేయాలని గ్రామస్తులు శనివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం మెట్‌పల్లికి వెళ్లి ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రాలు సమర్పించారు.

వనపర్తి జిల్లా కొత్తకోట పోలీస్‌స్టేషన్ ఆవరణలో నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

బీఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్ట్

చలో అసెంబ్లీ భగ్నం చేసిన పోలీసులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, మార్చి 22 : బడ్జెట్‌లో విద్యా రంగానికి కేవలం 7 శాతం నిధులు మాత్రమే కేటాయించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్వీ నాయకులు శనివారం చలో అసెంబ్లీకి పిలుపునిచ్చారు. ఇందుకోసం బయలుదేరిన విద్యార్థి నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. పలుచోట్ల నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకొని చలో అసెంబ్లీకి వెళ్లకుండా కట్టడిచేశారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల వ్యాప్తంగా బీఆర్ఎస్వీ నాయకులను అరెస్టు చేసి ఠాణాలకు తరలించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని ర్యాలీ చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, నేతలు, కార్యకర్తలు

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలి

- ప్రేక్షక పాత్ర వహిస్తే ఊరుకోం
- బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు హెచ్చరిక
- మణుగూరులో భారీ నిరసన ర్యాలీ

మణుగూరు టౌన్, మార్చి 22 : గోదావరి పరీవాహక ప్రాంతం నుంచి లారీలు, ట్రాక్టర్లలో ఇసుక అక్రమంగా తరలిపోతున్నా అధికారులు పట్టించుకోవడాన్ని నిరసిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే అక్రమార్జనే ధ్యేయంగా ఇసుక రవాణా సాగిస్తున్నారని ఆరోపించారు. అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అక్రమ రవాణాను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.

స్పీకర్‌కు సుప్రీంకోర్టు నోటీసుల అందజేత

హైదరాబాద్, మార్చి 22 (నమస్తే తెలంగాణ): పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు జారీచేసిన నోటీసులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకనందగౌడ్‌ల తరపు న్యాయవాదులు తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ కార్యాలయంలో అందజేశారు. న్యాయవాదులు కల్యాణ్‌రావు, అంబాల హరీశ్ శనివారం స్వయంగా శాసనసభకు వచ్చి స్పీకర్‌కు అందించేందుకు ప్రయత్నించారు. స్పీకర్ సభలో ఉండటంతో ఆయన కార్యాలయంలో సుప్రీంకోర్టు నోటీసుల కాపీలను అందజేశారు. ఈ నెల 25న సుప్రీంకోర్టులో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసుకు సంబంధించిన విచారణ జరగనున్న విషయం తెల్సిందే.

మీడియాతో మాట్లాడుతున్న సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి

అందాల పోటీలకు పైసలున్నయ్..

పెండింగ్ బిల్లులకు లేవా?

సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి

హైదరాబాద్, మార్చి 22 (నమస్తే తెలంగాణ) : అందాల పోటీలు నిర్వహించేందుకు పైసలున్నయ్‌గానీ, మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు పైసల్లేవా? అని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి సర్కారును నిలదీశారు. మాజీ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, మరోపక్క అందాల పోటీలు పెట్టడం హాస్యాస్పదంగా ఉన్నదని విమర్శించారు. మాజీ సర్పంచులతో కలిసి హైదరాబాద్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని ఎన్నో వేదికలపై ప్రకటించిన ప్రభుత్వ పెద్దలు అధికారంలోకి వచ్చాక సర్పంచులను విస్మరించి పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. గ్రామాలు బాగుండాలని అప్పులు చేసి అభివృద్ధి చేస్తే, ఏడాదిన్నర కావస్తున్నా పెండింగ్ బిల్లుల విడుదల చేయకపోవడం దుర్మార్గమన్నారు. మాటకు కట్టుబడి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

CENTRAL INSTITUTE OF PETROCHEMICALS ENGINEERING & TECHNOLOGY (CIPET)

CENTRE FOR SKILLING & TECHNICAL SUPPORT (CSTS)
Dept. of Chemicals & Petrochemicals, Ministry of Chemicals & Fertilizers Govt. of India.
IDA, Phase-II, Cherlapally, Hyderabad – 500 051.
Email: hyderabad@cipet.gov.in Website: www.cipet.gov.in

PLACEMENT ORIENTED FREE "SKILL DEVELOPMENT TRAINING FOR UNDERPRIVILEGED AND UNEMPLOYED YOUTH (MALE FROM SC/ST CATEGORY & FEMALE FROM ALL CATEGORY) OF SOCIETY THROUGH CIPET"

Central Institute of Petrochemicals Engineering & Technology (CIPET) is a Govt. of India premier National Institution devoted to Skill Development, Technology Support Services, Academics and Research (STAR) for development of technical man power in Petrochemicals & allied industries. In this regards, CIPET-Hyderabad invites applications for the following Skill Development Training Program from the eligible male from SC/ST Category & female from all Category of the Society.

Course Title	Eligibility	Duration	Age Limit
Machine Operator -Plastics Processing (MO-PP)	10th Std. & above	6 Months	18 to 30 Years

Sponsored by
M/s. Armoured Vehicles Nigam Limited (AVNL)
Avadi, Chennai - 600 054, Tamilnadu

*Age Relaxation: 05 Years for SC/ST and 03 Years for OBC Candidates
Training, Lodging, & Boarding: Provided on free of cost.
Placements: After successful completion of Training, Placements will be provided in reputed Petrochemicals & allied industries.
Submission Of Application: Interested candidates may submit their Bio-data with photo copies of certificates (Education, Caste, Income, Aadhaar Card, etc) and 04 passport size colour photographs to the above address in Person/ by post or send through to our
Email ID: vtc-hyderabad@cipet.gov.in

For further details Contact
Mrs. P. Nirmala Jyothi 7386057550
Mr. M.Dharmaraju 9441237207
Mr. R.Manikandan 9092637088
Mr. B.Srikar 8978480207